RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 258 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం, ఏప్రిల్, 10, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 258 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday, April, 10, 2026 | PAGES : 8 RS : 4 /-



ఇంధన కొరత ఆందోళనల నేపథ్యంలో

## ఖతార్‌కు వెలుతున్న కేంద్రమంత్రి

# హర్దీప్ సింగ్ పూరి

ఢిల్లీ,: ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఆందోళనలు నెలకొన్న తరుణంలో, కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ఖతార్ వెళ్లనున్నారు. వారాంతంలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా యూఏఈలో పర్యటించను న్నారు. ఏప్రిల్ 9, 10 తేదీలలో హర్దీప్ సింగ్ పూరి ఖతార్‌లో పర్యటిస్తారని కేంద్ర పెట్రోలియం, సహజవా యువుల శాఖ మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ కొరత ఆందోళన కలిగిస్తోంది. అయితే భారతదేశం వద్ద మాత్రం తగినంత నిల్వలు ఉన్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై దాదాపు 45 రోజులు అవుతోంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ ఖతార్‌పై క్షిపణి దాడులు నిర్వహించింది. దీనితో 17 శాతం వాటా ఉన్న ఖతార్ ఎల్ఎన్‌జీ ఎగుమతులపై ప్రభావం పడిందని ఖతార్ ఎనర్జీ సీఈవో సాద్ ఆల్-కాబి తెలిపారు. ఇరాన్ దాడి వల్ల సంవత్సరానికి 12.8 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీని ఉత్పత్తి చేసే సామర్థ్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. వీటి మరమ్మతులకు మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం పడుతుందని ఆయన వెల్లడించారు. ఎగుమతులు నిలిచిపోవడంతో ఖతార్ సంవత్సరానికి 20 బిలియన్ డాలర్ల మేర నష్టపోతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

## రేవంత్ కన్నా...

# కెసిఆర్ పాలనే బెటర్



నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్
తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది
జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్
కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు
మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల,ఏప్రిల్9,తెలంగాణ దిశ:** రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



లెబనాన్‌పై ఇజ్రాయెల్..

# భీకర దాడులు

## 250 మంది మృతి

ఢిల్లీ,: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్.. లెబనాన్‌పై భీకర వైమా నిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో 250 మందికి పైగా మరణించగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. ఈ పరిణామంతో కాల్పుల విరమణ ఒప్పందం భవిష్యత్తుపై తీవ్ర నీలినీడలు కమ్ముకున్నాయి.

భారీగా పోలింగ్ నమోదు!



మూడు రాష్ట్రాల్లో ప్రశాంతంగా ముగిసిన

# పోలింగ్..

ఢిల్లీ,: కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారం భమైంది. గత కొన్ని వారాలుగా సాగిన ప్రచారపర్వానికి ఇప్పటికే ఎండ్ కార్డ్ పడగా.. ఉదయం 7గంటలకు పోలిం గ్ ప్రారంభమైంది. ఈసారి కేరళ ఎన్నికల బరిలో ప్రధా నంగా మూడు కూటములు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. సీఎం పినరయి విజయన్ నాయ కత్వంలో వరుసగా మూడోసారి అధి కారాన్ని నిలబెట్టుకుని రికార్డు సృష్టిం చాలని ఎల్డీఎఫ్ చూస్తోంది. సుపరి పాలన - సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్ష అని ఎల్‌డిఎఫ్ నమ్ము తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ఈసారి ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. ఇందిరా గ్యారెంటీలు వంటి వాగ్దానా లతో ఓటర్లను ఆకర్షిస్తోంది. ఎన్డీఏ, ఈసారి కేరళలో బలమైన ముద్ర వేయాలని చూస్తోంది.



ముగిసిన జేఈఈ మెయిన్ సెషన్-2

# పరీక్షలు

## ఈ నెల 20 నాటికి ఫలితాలు!


ఢిల్లీ,: దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2026 సెషన్ 2 పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారిక ప్రకటన విడుదల చేసింది. పేపర్ 1 (బీఈ/బీటెక్) ఫలితాలను ఏప్రిల్ 20వ తేదీలోగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 2, 4, 5, 6, 8 తేదీల్లో పేపర్ 1 (బీఈ/బీటెక్), ఏప్రిల్ 7న పేపర్ 2 (బీఆర్క్/ బీ-ప్లానింగ్) పరీక్షలు నిర్వహించారు.



## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

**- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడా రు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాం లో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.



తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

## సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ

# కొనసాగుతాయి

## స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్, ఏప్రిల్9 : అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైన వి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు.





మహాభారతం పోరాటంలాగా

# ఉంది

ఢిల్లీ,: భార్యాభర్తల సంబంధాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. కలకాలం జీవించాల్సిన దంపతులు మధ్యలోనే సంబంధాలు దెబ్బతింటున్నాయి. తాజాగా ఓ జంటకు విడాకులిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. అతడు వృత్తిరీత్యా న్యాయవాది. 2010లో హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. ఆరేళ్ల పాటు సంసారం సాఫీగానే సాగింది. ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అంతా బాగుందని అనుకుంటున్న తరుణంలో గొడవలు మొదల య్యాయి. అంతే 2016లో విడిపోయారు. అయితే భర్త న్యాయవాది కావడంతో న్యాయ నైపుణ్యాన్ని ఉపయోగించి భార్యను వేధించడం ప్రారంభించాడు. భార్య, ఆమె కుటుంబ సభ్యులపై దాదాపుగా 80 కేసులు నమోదు చేశాడు. ఇక కేసు విచారణ సందర్భంగా న్యాయవాది భర్త ప్రవర్తించిన తీరుపై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శాశ్వతంగా జంటను వేరు చేస్తూ విడాకులు మంజూరు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న హక్కును వినియోగించుకుంటూ తీర్పు వెలువరించింది.

- విడాకులిస్తూ సుప్రీంకోర్టు అసహనం
- జంటకు విడాకులు మంజూరు చేసిన సుప్రీంకోర్టు
- వైవాహిక వివాదం మహాభారతం పోరాటంలాగా ఉందని వ్యాఖ్య



## పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** రాష్ట్ర వ్యాప్తంగా భాను డు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగు తుండటంతో ఎండలు మండుతున్నా యి. ఉదయం 9 గంటల నుంచే సూ ర్యుడు తన భగభగలను మొదలు పెడుతుండటంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం.. ప్రస్తుతం నమోదవుతున్న గరిష్ట ఉష్ణోగ్రతల కంటే మరో 3 డిగ్రీల సెల్సియస్ మేర వేడి పెరిగే అవకాశం ఉంది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



నిప్పుల కొలిమిలా..

# తెలంగాణ



## ఎన్ యుజెఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి,ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :** ప్రజాస్వామ్యంలో జర్నలి స్టులు నాల్గవ స్థంభంగా కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వ హించతలపెట్టిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(ఇండియా) (ఎన్‌యుజెఐ) జాతీయ మహాసభల పోస్టర్‌ను గురువారం ఆయన ఆ విష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏప్రిల్ 23,24 తేదీల్లో నిర్వ హించనున్న జాతీయ స్థాయి మహాసభలు జర్నలిస్టుల సమస్యలు, సవాళ్లు, భవిష్యత్ దిశపై చర్చించే కీలక వేదికగా నిలుస్తా యని అన్నారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఒకే చోట చేరి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తి అభివృద్ధికి దోహదం కలు గుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు ఇలాంటి సమావేశా లు మార్గదర్శకంగా నిలుస్తాయని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీపావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్లసంతోష్, జిల్లా ప్రధా నకార్యదర్శి దొమ్మటిరవీందర్, గట్టు రవీందర్, కడపక. రవి కారుకూరి సతీష్, వెంకటేశ్వర్లు, మారుపెల్లి చంద్రమౌళి రాచర్ల సుధాకర్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఆర్థిక మాంద్యం ముప్పు..

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ సంక్షోభం ప్రపంచ ఆర్థిక మాంద్యానికి దారి తీయనుందని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్, యాక్సిస్ కాపిటల్ గ్లోబల్ రీసెర్చ్ హెడ్ నీలకంఠ మిశ్రా హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తోన్న ఉద్రిక్తతలు వచ్చే నాలుగు వారాల పాటు ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ ఇంధన సరఫరాలో దాదాపు 7 శాతం మేర అంతరాయం ఏర్పడిందని వెల్లడించారు. ఇది కేవలం చమురు ధరల పెరుగుదల మాత్రమే కాకుండా నేరుగా ఇంధన కొరతకు దారితీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన సరఫరాలో 4 శాతం నుండి 5 శాతం మేర అంతరాయం కలిగితేనే ప్రపంచ జిడిపిలోనూ 4 నుంచి 5 శాతం కోత పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి కంపెనీల వద్ద ఉన్న నిల్వలకారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కొంత స్థిరంగా ఉన్నప్పటికీ సరఫరా గొలుసులో ఇబ్బందులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని మిశ్రా పేర్కొన్నారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్, వాహన తయారీ రంగాలు కీలక ముడిసరుకుల కొరతను ఎదుర్కొంటున్నాయని ఆయన గుర్తు చేశారు. గ్యాస్ కొరతతో సూరత్ టెక్స్‌టైల్ రంగంలో ఇబ్బందులు నెలకొన్నాయన్నారు. ఇది కేవలం ఇంధనానికే పరిమితం కాకుండా మొత్తం ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపుతోందని వివరించారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ - పెన్నం సుధాకర్

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో ఎస్సీ ఎస్టీ మైనార్టీల నిరుద్యోగ యువతకు 18 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల వయస్సు గల వారు ప్రస్తుతము వెలుబడిన 25 వేల 487 ఉద్యోగాలకు (సెంట్రల్ గవర్నమెంట్ ) స్టాఫ్ సెలక్షన్ కమిషన్ఉద్యోగాలకుశిక్షణ నిమిత్తం ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ గారు నాదెండ్ల కరుణాకర్ విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ గ్రామీణ ప్రాంతాలలో 10 వ తరగతి ఇంటర్ చదువులు పూర్తిచేసుకుని 18 సంవత్సరాల నిండిన 23 సంవత్సరాల లోపు యువతి యువకులకు ఉచితముగా శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ఎస్వీఎన్ హరి ప్రసాద్, కోచ్ డిపి సుబ్బారాయుడు వారి ఇరువురు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగం సాధించే విధంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పెన్నం సుధాకర్ గారు అన్నారు ఆర్ ఆర్ అకాడమీ కోచ్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల ఒకటవ తేదీ నుండి డిసెంబర్ 31 తేదీ వరకు గడువు ఉంది అని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకునేవారు ఆర్ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బరాయుడు,, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, నాదెండ్ల కరుణాకర్ గుర్రం సామిల్ నోదెల రమేష్ బండి విజయ్ కుమార్ పల్లోలి ఓబులేష్ ,,మాలల సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరము శ్రమించే పెన్నం సుధాకర్ గారి వర్గంను సంప్రదించవచ్చునని వారు అన్నారు మొబైల్ నంబర్స్ = 9966869159, 8340848830.

## ఘనంగా మౌక్తిక తొలి పుట్టినరోజు వేడుకలు






కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవాలయం ప్రాంతంలోని ఫంక్షన్ హాల్ లో గురువారం చిన్నారి మౌక్తిక తొలి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు చిన్నారి మౌక్తిక ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టును మెరుగు చంద్రమోహన్, తన్నీరు శ్రీనివాస్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్

### - వికలాంగుల నుంచి 96 ఫిర్యాదుల స్వీకరణ







**కాప్రా, ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :**కాప్రా మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముతినేని వీరయ్య ఆధ్వర్యంలో గురువారం వికలాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 96 మంది వికలాంగులు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో సమర్పించారు. చైర్మన్ ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విని, అర్హులైన వారి వినతులను సంబంధిత అధికారులకు తక్షణమే పంపించారు. ఈ సందర్భంగా వికలాంగులు ప్రధానంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్లు, వైద్య సహాయం, మౌలిక సదుపాయాలపై తమ విన్నపాలను వ్యక్తం చేశారు. వికలాంగుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వంద ప్రాంతాల్లో ఇటువంటి గ్రీవెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముతినేని వీరయ్య తెలిపారు.ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద అదనపు ప్రోత్సాహకం, ఇళ్ల స్థలాల కేటాయింపులో 5శాతం రిజర్వేషన్, ఉద్యోగాల్లో 4శాతం, ఉన్నత విద్యలో 5 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని వివరించారు. అలాగే వికలాంగ క్రీడాకారుల కోసం ప్రత్యేక పారా స్పోర్ట్స్ పాలసీ అమలు చేస్తున్నట్లు, 40శాతానికి పైగావైకల్యం ఉన్న వారికి అవసర మైన సహాయక ఉపకరణాలు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి, డిప్యూటీ కమిషనర్, సిడిపిఓ, ఆశా వర్కర్లు, ఎన్ పిఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, టీవీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, వారికి ఆర్థికంగా, సామాజికంగా పూర్తి మద్దతు అందిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.




## జర్నలిస్టుల సంక్షేమంకోసం కృషి..

### ఘనంగా కాప్రా ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఏఎస్ రావునగర్ ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ గురువారం కాప్రా ప్రెస్‌క్లబ్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర క్యాలెండర్ 2026-27 ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులసంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు టిల్లు యాదవ్, భద్రగామ నరసింహ,కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి,బెలిదే అశోక్,అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్,కోశాధికారి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు,గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె.వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ, మాజీ కోశాధికారి యాటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో యువతుల అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టు



**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా, (తెలంగాణ దిశ):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో సాగుతున్న అమానుషమైన యువతుల అక్రమ రవాణా దందాను పోలీసులు ఛేదించారు. మారుమూల ప్రాంతాల్లోని అమాయక గిరిజన యువతులు, ఒంటరి మహిళలు మరియు వితంతువులను లక్ష్యంగా చేసుకుని ఒక ముఠా ఈ దారుణానికి ఒడిగడుతున్నట్లు విచారణలో తేలింది.

నిందితులు బాధితులను నమ్మించి, బలవంతంగా నిర్బంధించి, ఒక్కొక్కరిని సుమారు రూ. 2.50 లక్షలకు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ ముఠా గత కొంతకాలంగా ఈ నెట్వర్క్‌ను నడుపుతున్నట్లు వెల్లడైంది. పోలీసుల కథనం ప్రకారం, ఈ ముఠా మహిళలను మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ వంటి ఉత్తరాది రాష్ట్రాలకు తరలిస్తోంది. అక్కడ ఉన్న హై క్లాస్ కుటుంబాలకు చెందిన పురుషులతో వీరికి బలవంతంగా పెళ్లిళ్లు చేయడమే కాకుండా, మరికొందరిని వ్యభిచార గృహాలకు విక్రయిస్తున్నట్లు విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి : బండి రమేష్

### మహిళా కాంగ్రెస్ ను మరింత పటిష్ట పరచాలి : రాజనోళ్ల లక్ష్మి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. గురువారం మహిళా కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గ కార్యవర్గ సమావేశం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నాయకుడు తన పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అందుకే అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాల లబ్ధి అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను మరింత పటిష్ట పరుస్తున్నామని అన్నారు. ఈ సమావేశానికి పరిశీలకురాలుగా జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాత్విక, రాష్ట్ర కార్యదర్శి ఇందిరా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు తమ తమ ప్రాంతాల్లోని సమస్యలు, పరిస్థితులను సమావేశంలో వివరించారు. అనంతరం రాజనోళ్ల లక్ష్మీ జిల్లా ఇంచార్జీలతో కలిసి నాయకురాళ్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి దుర్గ, మెరుగు సునీత, జాజాల రమ్య, లతా రెడ్డి, గొల్ల శోభలత తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మోదీ మోడల్ రాజకీయ శాస్త్రం

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ ఆదివారంతో అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ బద్దలు కొట్టారు. గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకుని అరుదైన భారత రాజకీయ వేత్తగా నిలిచారు. దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించిన రికార్డు నరేంద్రమోదీ పేరిట ఉంది. సీఎంగా సేవలు అందించే అవకాశం ఆయనకు నాలుగుసార్లు లభించింది. 2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు, 2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు దఫాలు ఆయన సీఎంగా వ్యవహరించారు. 2014 నుంచి మోదీ వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా ఎన్నికయ్యారు..గెలుపును అలవాటుగా చేసుకున్న నాయకుడు: ప్రజాస్వామ్యంలో రాజకీయ గెలుపు సాధించడమే అంతికాదని నిరూపించిన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. అధికారాన్ని సుస్థిర పరచడం అత్యంత నైపుణ్యమని ఆయన ప్రతీసారి నిరూపిస్తూ వచ్చారు. అధికారాన్ని సంపాదించడం కంటే, దాన్ని స్థిరపరుచుకోవడంలోనే నాయకుడి అసలైన సామర్థ్యం బయటపడుతుందన్నది రాజకీయ నానుడి. ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడు సక్సెస్ అవుతూనే.. ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురి చేస్తూ వస్తున్నారు. నరేంద్రమోదీ ప్రస్థానం ఒక నిర్మిత రాజకీయ ప్రయోగశాల. పరిస్థితులను అర్థం చేసుకోవడం, వాటిని రాజకీయంగా మల్చుకోవడంలో ఆయన్ను మించిన భారత రాజకీయ వేత్తల్లో సాటిలేరన్నది విశ్లేషకుల అభిప్రాయం. గుజరాత్‌లో అధికార బాధ్యతలు చేపట్టిన తొలి దశలోనే ఆయన తన శైలిని స్పష్టంగా ప్రకటించారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే నాయకుడిగానే కాకుండా, సంక్షోభాన్ని అవకాశంగా మలిచే వ్యూహకర్తగా ముందుకొచ్చారు. పునర్నిర్మాణాన్ని పరిపాలనా చర్యగా కాకుండా, అభివృద్ధిగా మలచడం ద్వారా ఆయన ఒక కొత్త రాజకీయ వైఖరిని సృష్టించారు. ఆయన గుజరాత్‌లో సాధించి పెట్టిన అభివృద్ధి బ్రాండ్.. బీజేపీకి దేశ వ్యాప్తంగా మరెంతో కీర్తిని తెచ్చిపెట్టింది. దేశవ్యాప్తంగా "గుజరాత్ మోడల్" ప్రచారంలోకి వచ్చింది. నరేంద్రమోదీ దేశ రాజకీయాల్లోకి ప్రవేశంతోనే వైబ్రేషన్ మొదలైంది. గుజరాత్‌లో 12 ఏళ్లు సీఎంగా పనిచేసిన అనుభవం.. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన తీరు కలగలిసి 2014ఎన్నికల్లో బీజేపీకి పెద్ద ఆస్తిగా మారాయి. పాత రాజకీయాలతో విసిగిపోయిన ఓటరుకు కొత్త ఆశగా, వ్యవస్థపై అసంతృప్తి ఉన్న వర్గాలకు కొత్త అవకాశంగా తనను తాను ప్రతిష్టించుకోవడంలో మోదీ సక్సెస్ అయ్యారు. ఫలితంగానే 2014లో జరిగిన దేశ రాజకీయ మార్పునకు కారణమైం ది. మోదీ రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే, అది ఒక నిరంతర రూపాంతర క్రమంలా కనిపిస్తుంది. ఒక దశలో భావోద్వేగాల ప్రతినిధి గా, మరొక దశలో అభివృద్ధి శిల్పిగా, ఇంకొక దశలో జాతీయ గర్వానికి ప్రతీకగా కనిపిస్తారు. ఈ రీ-బ్రాండింగ్ సామర్థ్యమే ఆయనను ఒక వ్యక్తి నుంచి ఒక రాజకీయ ప్రబల శక్తిగా మార్చిదని చెప్పాలి. సాహసం.. సర్దుబాటు : మోదీ రాజకీయ సమీకరణంమోదీ నిర్ణయాల స్వభావాన్ని గమనిస్తే, అవి తరచుగా సాహసోపేతంగా కనిపిస్తాయి. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిషేధం, అయోధ్యలో రామమందిర నిర్మాణం ఇవన్నీ భావోద్వేగాలతో ముడిపడిన, రాజకీయంగా క్లిష్టమైన అంశాలు. కానీ ఇక్కడ ఆయన ప్రత్యేకత కేవలం నిర్ణయం తీసుకోవడంలో కాదు; దాన్ని సమయోచితంగా అమలు చేయడంలో ఉంది. అదును చూసి దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆపరేషన్ సింధూరు, సర్జికల్ స్ట్రైక్ గొప్ప ఉదాహరణలు. అవసరమైతే వెనక్కి తగ్గే సమయోచిత సర్దుబాటు.. సందర్భాలను మోదీ ప్రదర్శించిన తీరు రాజకీయ నైపుణ్యతకు నిదర్శనం. రైతు చట్టాల ఉపసంహరణ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఎన్నికల్లొచ్చిన్నప్పుడే జనంతో కలిసి పోవడం అనే దానికి మోదీ మోడల్ రాజకీయం విరుద్ధం. పార్టీ నిలదొక్కుకోలేని దక్షిణాదిలో కూడా ఆయన ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా ఫలితాలు సానుకూలంగా వస్తాయనేదానికి బీజేపీ ఈశాన్య భారతంలో సాధించిన విజయమే మంచి ఉదాహరణగా చెప్పవచ్చు. ఎన్నికలను ఒత్తిడిగా కాకుండా, అవకాశంగా మలచడం మోదీ ప్రత్యేకతగా చెప్పవచ్చు. మోదీ విజయానికి మూలమైన మరో స్తంభం కమ్యూనికేషన్. రాజకీయాల్లో సందేశం ఎంత ముఖ్యమో, దాన్ని ఎలా చేరవేయాలో తెలిసి ఉండటం అంతకంటే ముఖ్యం. ఈ రెండింటినీ సమన్వయం చేయడంలో ఆయన చూపిన నైపుణ్యం ప్రత్యేకంగా నిలుస్తుంది. సోషల్ మీడియాను ఆయుధంగా మలచుకోవడం, ప్రత్యక్షంగా ప్రజలతో సంభాషించడం వంటి వ్యూహాలు..అనుసంధాన వ్యవస్థలు మోదీని జనంతో ఇంటారాక్ట్ చేసేలా చేశాయి. ప్రజల్లో "మనవాడే" మన మోదీ అనే అనే భావనను కలిగించాయి. ఈ బంధం పార్టీ మద్దతుదారులతోనే కాక.. విభిన్న అభిప్రాయాలున్న వర్గాల్లో కూడా ఆయనపై సానుకూలత ఉండటానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యువతను ఆకర్షించడం కూడా ఈ కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమే. పాత రాజకీయ ఇమేజ్‌ను పక్కనబెట్టి, డిజిటల్ యుగానికి సరిపోయే నాయకుడిగా తనను ప్రతిష్ఠించడం ద్వారా ఆయన కొత్త ఓటర్ బేస్‌ను నిర్మించుకున్నారు. మోదీ రాజకీయ శైలిని గమనిస్తే "పరిస్థితులను అనుసరించడం కాదు, పరిస్థితులను ప్రభావితం చేయడం". అనేది సుస్పష్టమవుతుంది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగడంఅనేది యాదృచ్ఛికంఫలితాల్లో సాను కూలత వ్యవహారం కాదు. మోదీ స్టైల్‌ను గమనిస్తే పక్కా ప్రణాళిక.. అదే స్థాయిలోరాజకీయ నిర్వహణ ఉండటమని అర్థమవుతుంది. పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం, కొత్త వర్గాలను చేర్చుకోవడం, సంప్రదాయ రాజకీయ పరిమితులను అధిగమించడం ఇవన్నీ ఆయన నాయకత్వం లో కనిపించే అంశాలు. ఒక్క విజయంతో సంతృప్తి చెందకుండా, విజయాన్ని అలవాటుగా మార్చుకోవడం అదే ఆయన రాజకీయ తత్వం. గెలవడం కాదు, గెలుపును పునరావృతం చేయడం ముఖ్యం అన్నది మోదీ మోడల్ పొలిటికల్ థియరీని గమనిస్తే అర్థమవుతుంది. మోదీ ప్రస్థానం ఒక సాధారణ రాజకీయ ప్రయాణం కాదు.. అది ఆధునిక భారత రాజకీయాల్లో ఒక నమూనాగా నిలిచిపోతుంది.

# కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం


## - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- విలువలు గల జర్నలిజాన్ని కొనసాగించాలి
- బోర్లు, ఇండ్ల నిర్మాణాల వద్దకు వెళ్ళకండి
- జర్నలిస్టులు అంటే నాయకులే భయపడాలి
- సమాజ శ్రేయస్సు - సంక్షేమానికి పాటుపడండి





**కాప్రా, ఏప్రిల్ 09,తెలంగాణ దిశ :** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్ 2026-27ను ఆయన ఆవిష్కరించారు. విలువలతో కూడుకున్న జర్నలిజాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. విలేకరులను చూసి నాయకులు భయపడే రోజులు పోయి, నాయకులంటే విలేకరులు భయపడే రోజులు వచ్చాయన్నారు. బోర్లు వేసేకాడికి, పేదల నిర్మించుకునే ఇండ్ల వద్దకు వెళ్లవద్దని సూచించారు. సమాజానికి నిష్పక్షపాత సమాచారాన్ని అందించే జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ ముందుకు రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఆర్థిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధి కారి రామచంద్రమూర్తి చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా సమాజానికి నాల్గవ స్థంభంగా నిలుస్తుందని, జర్నలిస్టుల అభివృద్ధి ద్వారా ప్రజాస్వా మ్యం మరింత బలపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, కాంగ్రెస్ నాయకుడు టిల్లు యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటాచలం, సంపత్ రావు, కె. ఉమా శ్రీధర్, సోమేష్ నాయుడు, రాజు యాదవ్, మురళీ దేవ్ గౌడ్,కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధి కారి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుం ట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె.వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ.నరసింహ,కీర్తి శ్రీనివా స్, కార్యవర్గ సభ్యులు గా బుడంపల్లి నిరంత్ గౌడ్, బాలకృష్ణ, మాజీ కోశాధికారి యాటరాజు తది తరులు పాల్గొన్నారు.



### దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుంది

కాప్రా ప్రెస్ క్లబ్ మూడు ముక్కలైన విషయం విధితమే. కొందరు ప్రవర్తన ఎలాఉందంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుంది. కొందరి చరిత్ర పోలీస్‌స్టేషన్, సోషల్ మీడియాలో వైరాలైన విషయం మర్చి పోయిమాట్లాడుతున్నారు. ఒక వేలు ఇతరులను చూపిస్తే తన వైపునాలుగు వెళ్ళుతన వైపు చూపిస్తాయన్న విషయం మరిచి సత్య హరి చంద్రడిలా మాటలు వల్లేస్తున్నారు. తాము రానివ్వము మీరు రానివ్వకండి అంటూ నేతలకే సూచనలు ఇస్తున్నారు. లేచింది మొదలు పడుకునే అంత వరకు ఎవరి నెత్తిన చేతులు పెడదామని వాళ్లే తమ ఉనికిని కాపాడుకోవడానికి ఇతరులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. చెప్పేటివి శ్రీరంగనీతులు దూరేటివి...... గుడిసెలు అన్నట్టు ఉంది వారి కథ. సమాజ శ్రేయస్సు, పత్రికా రంగ విలువలు పాటిస్తూ తోటి పాత్రికేయుల సంక్షేమం కోసం పాటుపడితే ప్రతి ఒక్కరూ హర్షిస్తారని, చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే ప్రయత్నం చేయవద్దని పలువురు పాత్రికేయులు హితవు పలికారు.



# 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తప్పుడు ఎన్ ఓసితో ఆక్రమణ నుంచి కాపాడాలి : ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 09, (తెలంగాణ దిశ) :** దుండిగల్ మండలం బోరంపేట్ పరిధిలోని కొత్త చెరువు సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 166/1లోని విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఈవిషయమై ఆయన దుండిగల్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, సర్వే నెంబర్ 166/1 పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్ 166/9పేరుతో జీవన్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా స్వాధీనం చేసుకుంటూ నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. ఎటువంటి రెవెన్యూ లేదా మున్సిపల్ అనుమతులు లేకుండా తేరింపు, మట్టిప్రతిష్ఠ, సమతలీకరణ, కంచె ఏర్పాటు వంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈభూమి కట్వా చెరువు బఫర్ జోన్‌లో ఉండటంతో పాటు ప్రభుత్వానికి చెందినదని, ఇలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తిగా నిషేధమని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ భూమి ఎక్స్-సర్వీస్ మెన్ నరసింహారావుకు కేటాయిం చబడినదని చెప్పబడుతున్నప్పటికీ, భూమి లభ్యత లేకుండా ఎన్ ఓ సి ఎలా జారీ అయిందని ప్రశ్నించారు. సరైన సర్వే, డీమార్కేషన్ లేకుండా ఎన్ ఓ సి ఇవ్వడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్ 11496/2024 ప్రకారం ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు జరిగితే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతఉందని ఆయన గుర్తుచేశారు.

సర్వే నెం. 166/1 విలువైన ప్రభుత్వ భూమిని 166/9గా చూపిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు పొందిన విషయంపై పూర్తి స్థాయి విచారణ చేయాలి అక్రమ నిర్మాణాలు, తేరింపులను వెంటనే నిలిపి వేయాలన్నారు.

జీవో నెంబర్ 307/2012 ప్రకారం, ఎక్స్-సర్వీస్మెన్‌కు కేటాయించే భూమి విలువ రూ. 100కోట్లకు పైగా ఉంటే రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తప్పనిసరి ఆమోదం లేకుండా కేటాయింపులు ఎలా జరిగాయో విచారణ చేయాలన్నారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లయితే కలెక్టర్ ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలన్నారు. అదనంగా, ఈ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని ఆయన కోరారు. ప్రభుత్వ భూమిని రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లస్వామి పాండు తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీకి దొరికిన అస్త్రం..!

రంగారెడ్డి, : డ్రగ్స్ కేసు రాజకీయ పేలుళ్లకు కారణం అవుతోంది. ఏపీలో ఎంపీ మహేష్ ను పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని టీడీపీ ఆదేశించింది. వెంటనే చర్యలు తీసుకుంది. అయితే పైలట్ రోహిత్ రెడ్డి విషయంలో బీఆర్ఎస్ ఆలోచిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ వెంటనే కేటీఆర్ ను టార్గెట్ చేసింది. ఆయనతో వైట్ చాలెంజ్ విసురుతోంది. కేటీఆర్ కూడా రివర్స్ చాలెంజ్ విసిరారు. అసెంబ్లీ సమాశాల్లోనూ ఇది హాట్ టాపిక్ అయ్యే అవకాశం ఉంది. గతంలోనూ డ్రగ్స్ అంశం రాజకీయంగా కీలకంగా మారింది. ఇప్పుడు మరోసారి అదే అంశం హాట్ టాపిక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొయినాబాద్ డ్రగ్స్ ఉదంతం కేవలం ఒక క్రైమ్ ఇన్సిడెంట్‌గా మిగిలిపోకుండా, తెలుగు రాష్ట్రాల్లో పెను రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో వెలుగులోకి వచ్చిన పేర్లు, ఆపై జరిగిన పరిణామాలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కేంద్రబిందువుగా మారాయి. డ్రగ్స్ కేసును అస్త్రంగా చేసుకుని రాజకీయంగా పైచేయి సాధించేందుకు అటు ఏపీలోనూ, ఇటు తెలంగాణలోనూ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ కేసు ప్రకంపనలు రాగానే టీడీపీ అధిష్ఠానం అత్యంత వేగంగా స్పందించడం చర్చనీయాం శమైంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది తప్పు ఎవరిదైనా సరే, క్రమశిక్షణ విషయంలో రాజీ పడబోం అనే సంకేతాలను ప్రజల్లోకి పంపడం ద్వారా ప్రభుత్వం నైతిక విజయాన్ని సాధించే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉన్న పార్టీగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ద్వారా విపక్షాల నోళ్లు నొక్కేయవచ్చని టీడీపీ భావిస్తోంది.తెలంగాణలో పరిస్థితి మరోలా ఉంది. ఫామ్‌హౌస్ పార్టీలో రోహిత్ రెడ్డి పేరు వినిపించడం బీఆర్ఎస్‌ను ఇరకాటంలోకి నెట్టింది. పార్టీకి కీలక నేత కావడంతో బీఆర్ఎస్ అధిష్ఠానం చర్యల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. గతంలోనూ పలుమార్లు డ్రగ్స్ ఇష్యూస్ బీఆర్ఎస్ నేతల చుట్టూ తిరిగినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రోహిత్ రెడ్డి విషయంలో వేచి చూసే ధోరణి అవలంబించడం వల్ల ప్రతిపక్షాలకు విమర్శలు చేసేందుకు అవకాశం ఇచ్చినట్లయింది. తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్ ఈ అవకాశాన్ని అస్సలు వదులుకోవడం లేదు. గతంలో రేవంత్ రెడ్డి విసిరిన వైట్ ఛాలెంజ్ ను ఇప్పుడు మళ్ళీ తెరపైకి తెచ్చారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నేతలు డ్రగ్స్ టెస్టులకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నారు.

# జంట నీరు సురక్షితమేనా?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జలమండలి ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, నిర్వాహణలోపంకారణంగా జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నీరు కలుషితం అవుతోందంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో మహానగరానికి సరఫరా అయ్యే తాగునీరు సురక్షితమైనదేనా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతనెల ఓ ట్యాంకర్‌తో సెప్టిక్ వ్యర్థాలను గండిపేట జలాశయంలో పారయబోయడం కలకలం రేపింది. ఈసంఘటనతో నగర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మనం నిత్యం తాగే నీళ్లలో సెప్టిక్ వ్యర్థాలు కలుస్తున్నాయా? అని ఆందోళనకు గురయ్యారు. పటిష్టమైన వ్యవస్థను కలిగి ఉండి, గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు జలమండలి శివారు జిల్లాల్లో కూడా విస్తరించి ఉంది. ఇంతపెద్ద నెట్‌వర్క్ ఉన్నప్పటికీ జంట



జలాశయాల్లోకి వ్యర్థాల డంపింగ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం జలమండలితో పాటు విజిలెన్స్ అధికారుల నిఘా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులు యథేచ్ఛగా సెప్టిక్ వ్యర్థాలను జలాశయాల్లో పారబోస్తున్నారంటే నిఘా వ్యవస్థ నిర్లక్ష్యం స్పష్టమవుతోంది.

# నల్ల జీలకర్రలో అనేక లాభాలు..!




జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..: నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. నల్ల జీలకర్రలో ఉండే సమ్మేళనాలు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. నల్ల జీలకర్రను తీసుకుంటే అలర్జీలను సైతం తగ్గించుకోవచ్చు. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి సరిగ్గా పీల్చుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నల్ల జీలకర్ర ఎంతగానో మేలు చేస్తుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్రను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతోపాటు ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్ కణాలకు ఔషధం..: నల్ల జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. సైంటిస్టులు జంతువులపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. నల్ల జీలకర్ర నుంచి తీసిన నూనె కూడా మనకు లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మొటిమలు, గజ్జి, తామర, దురద, సోరియాసిస్ వంటి సమస్యలకు ఈ నూనె చక్కగా పనిచేస్తుంది. గాయాలు,పుండ్లను త్వరగా మానేలా కూడా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర నూనె జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. శిరోజాలకు దీన్ని రాస్తుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఇలా నల్ల జీలకర్రను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

# గుండెపోటుకు చెక్ పెట్టే ఈ ఫుడ్ ఐటమ్స్ గురించి మీకు తెలుసా..?



ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడా లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. నిత్యం కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, ఎలాంటి గుండె జబ్బుల ఆనవాళ్లు లేని ఆరోగ్యవంతులు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్‌లతో, కార్డియక్ అరెస్ట్‌లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఆకస్మిక గుండె రుగ్మతలకు చెక్‌పెట్టేందుకు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలు చేపలు, గుడ్లు. ఈ రెండింటిలోనూ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు శాఖాహారులైతే చేపలు, గుడ్లకు బదులుగా డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లో కూడా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారిస్తాయి. పప్పుధాన్యాలు, బీన్స్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరానికి పుష్కలంగా ప్రోటీన్‌ను అందించడంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతాయి. అదేవిధంగా సిట్రస్ జాతి పండ్లలో కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. సిట్రస్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో ఆకస్మిక గుండెపోట్లు, కార్డియాక్ అరెస్ట్‌ల వంటివి జరగకుండా ఉంటాయి.

# కాలానికి తగ్గట్టే..

ఆహార అలవాట్లను కూడా.. కాలానికి తగ్గట్టుగా మార్చుకోవాలి. ఇష్టమైన వంటకమైనా.. సీజన్‌కు సెట్‌కాకుంటే పక్కన పెట్టేయాలి. లేదంటే, ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా, వేసవిలో కొన్ని కూరగాయలతో అనారోగ్యం పొంచి ఉంటుంది. కాబట్టి, ఎండకాలంలో ఏయే కూరగాయలు, వంటకాలు తినకూడదో తెలుసుకుంటే మంచిది. వంకాయ.. కూరగాయల్లో రారాజుగా పేరు. కానీ, వేసవిలో మాత్రం ఆరోగ్యానికి శత్రువు. వంకాయను వేడి కూరగాయగా చెబుతారు నిపుణులు. వేసవిలో దీన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి పొట్ట సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొందరిలో అలెర్జీలు కూడా రావొచ్చు. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే కాలీఫ్లవర్.. ఎండల్లో శరీరానికి హాని కలిగిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది శరీరంలో వేడిని పెంచుతుంది. ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకూ దారితీస్తుంది.

మూత్రపిండాల సమస్యలు, రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్నవారు వేసవిలో చేమదుంపలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఆగ్జాలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మూత్రపిండాల పని తీరుపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. అలాంటి కాలంలో చేమదుంపలు తింటే.. కిడ్నీలకు మరింత హాని కలుగుతుంది. మాంసం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో, జీర్ణవ్యవస్థపై అధిక ఒత్తిడి పడుతుంది. ఇక



శరీరం వేడిగా ఉండే వేసవిలో మటన్ వంటకాలు తింటే.. శరీర ఉష్ణోగ్రత మరింతగా పెరుగుతుంది. కాబట్టి, వేసవిలో మాంసాహారాన్ని తగ్గించుకోవడం మంచిది. ఇక వేడివేడి కాఫీలు, టీలను కూడా తగ్గించాలి. ఇవి శరీర ఉష్ణోగ్రతను అమాంతం పెంచేసి, మరింత అసౌకర్యాన్ని కలిగిస్తాయి. వీటికి బదులుగా మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లను ఎంచుకుంటే బెటర్! వేసవి అంటేనే.. పచ్చళ్ల సీజన్. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ మామిడికాయలతో పచ్చళ్లు పెట్టుకుంటారు. కానీ, ఈ కాలంలో వీటికి దూరంగా ఉండటమే మంచిది. పచ్చళ్లలో ఉప్పు, నూనె అధికంగా వాడతారు. ఉప్పు అధికంగా తీసుకుంటే.. శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక, అధిక నూనె కూడా వేసవిలో అనారోగ్యానికి కారణమవుతుంది.

# నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..

## ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగేయాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెలో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి. ఇలాచేస్తుంటే పాదాలకండరాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉపయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్టులా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపైఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చుండ్రు పోతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఇలా నిమ్మ ఆకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కాఫీకీ ఓ టైముంది



కాఫీ తాగడం.. ఆరోగ్యానికి మంచిదే! కానీ, ఎప్పుడు తాగుతున్నాం? ఎంత తాగుతున్నాం? అనేది కూడా ముఖ్యమని అంటున్నారు అమెరికా పరిశోధకులు. గుండె, శరీరం మీద కెఫీన్, కాఫీ తాగే సమయం చూపించే ప్రభావాలపై ఓ పరిశోధన జరిగింది. అమెరికా నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సంస్థ.. దాదాపు పదేండ్లపాటు ఈ అధ్యయనం నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారు రోజుకు కనీసం ఒక్కసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను క్షుణ్నంగా పరిశీలించింది. సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేసింది. ఆయా డేటాలను విశ్లేషించి.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. వీరిలో 52 శాతం మందికి కాఫీ తాగే అలవాటు ఉంది. అందులోనూ 36 శాతం మంది ఉదయం మాత్రమే కాఫీ తాగుతుండగా.. మిగిలిన 16 శాతం మంది రోజులో అనేకసార్లు కాఫీ తాగుతారని చెప్పారు. అయితే, కాఫీ తాగనివారితో పోలిస్తే.. ఉదయంపూట కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా మరణం సంభవించే ముప్పు 16 శాతం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 31 శాతం తక్కువగా ఉంటున్నట్లు తేలింది. అయితే, రోజంతా రెండుమూడు సార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదని పరిశోధకులు వెల్లడించారు. మధ్యాహ్నం, సాయంత్రం కాఫీ తాగేవారిలో జీవ గడియారం క్రమం తప్పుతుందనీ, మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి.. రక్తపోటు, గుండెజబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



# బత్తాయి పండ్లను లైట్ తీసుకోకండి..

## ఇవి మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

బత్తాయి పండ్లు.. చూసేందుకు అచ్చం నారింజ పండ్లలాగే ఉంటాయి. కానీ నారింజ పండ్లంత తియ్యగా ఉండవు. మరీ పుల్లగా కూడా ఉండవు. కానీ ఇవి రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. చాలా మంది రహదారుల పక్కన ఉండే జ్యూస్ సెంటర్లలో బత్తాయి రసం తాగేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ పండ్లు కాస్త తీపి, పులుపు రుచి కలిగి ఉంటాయి. చూసేందుకు పెద్ద నిమ్మ పండు సైజులో ఉంటాయి. బత్తాయి పండ్లనే స్వీట్ లైమ్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్ల గుజ్జు లేత పసుపు రంగులో ఉంటుంది. బత్తాయి పండ్లను చాలా మంది నేరుగా తింటారు. కానీ ఈ పండ్లను జ్యూస్‌గా తాగితేనే చాలా బాగుంటుంది. బత్తాయి పండ్ల రసాన్ని చాలా మంది ఇష్టంగా తాగుతారు. బత్తాయి పండ్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నోటి దుర్వాసనకు చెక్..: బత్తాయి పండ్లలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. జలుబు, జ్వరం వచ్చినప్పుడు రోజుకు 2 సార్లు ఈ పండ్ల జ్యూస్‌ను తాగాలి. దీంతో త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. చురుగ్గా మారుతారు. బత్తాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్లను దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. బత్తాయి పండ్లను తింటే నోట్లో లాలా జలం అధికంగా స్రవించబడుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సులభంగా, త్వరగా జీర్ణం చేస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

మలబద్ధకం ఉండదు..: బత్తాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. రోజూ ఉదయం సుఖ విరేచనం అవుతుంది. బత్తాయి పండ్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, ఆమ్లాలు విడుదల అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

ఏదైనా వ్యాధి వచ్చిన వారు బత్తాయి పండ్ల రసాన్ని సేవిస్తుంటే త్వరగాశక్తి లభించి రోగం నుంచి త్వరగా కోలుకుంటారు. ఉదయం జాగింగ్ లేదా వాకింగ్, యోగా, వ్యాయామం చేసిన అనంతరం ఒక గ్లాస్ బత్తాయి పండ్ల రసం సేవిస్తే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా టీ, కాఫీ వంటివి తాగకుండా బత్తాయి పండ్ల రసం తాగితే ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

విరేచనాల నుంచి ఉపశమనం..: బత్తాయి పండ్లలో ఉండే ఆమ్లాలు జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. అజీర్తితో బాధపడేవారికి బత్తాయి రసం ఔషధంగా పనిచేస్తుంది. బత్తాయి పండ్లలో ఉండే పొటాషియంవిరేచనాలను తగ్గిస్తుంది. బాధితులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. కామెర్లు వచ్చిన వారు ఈ పండ్ల రసం తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. వాంతులు, తలతిరగడం వంటి సమస్యలు ఉన్నవారు బత్తాయి పండ్ల రసం తాగితే మంచిది. గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బత్తాయి రసం తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా బత్తాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కనుక ఇవి కనబడితే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.


## స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏండ్లకు ఆ ఊరికి రోడ్డు



న్యూఢిల్లీ: అంతరిక్షంలోకి భారీ రాకెట్లను పంపుతున్నాం. పర్వతాలను కలుపుతూ హైవేలను కడుతున్నాం. అయితే హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ కుగ్రామం 'తుమన్'కు రోడ్డు మార్గాన్ని వేసి.. ఆ ఊరికి బస్సును పంపడానికి 78 ఏండ్లు పట్టింది. మండీ జిల్లాలో షాకెల్డ్-తుమన్ మధ్య 2.7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తవటంతో.. బస్సులు, వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైంది. సోమవారం తొలిసారి ఓ బస్సు తమ ఊరికి రావటంతో స్వీట్లు పంచుకుంటూ ప్రజలు సంబురాలు చేసుకున్నారు. జిల్లా అధికారులు, గ్రామస్తులు ఆ బస్సుకు ఘనంగా స్వాగతం పలుకడం వార్తల్లో నిలిచింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లయినా కనీస రోడ్డు వసతి, బస్సు సౌకర్యం లేక ఆ ఊరివాళ్లంతా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు.

# టార్గెట్ 3000 రూ. కోట్లు!

## పన్నుల వసూలుకు జీహెచ్‌ఎంసీ రెడీ







**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బల్దియా.. ఖజానా నింపుకొనేందుకు అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నది. బడా బాబుల బకాయిల రికవరీపై దృష్టి సారించకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలే టార్గెట్‌గా కార్యాచరణను ఆమలు చేస్తున్నది. ఒకవైపు అడ్డగోలుగా ట్యాక్స్ సవరణలు చేపడుతూ.. రెండింతల భారం యాజమానులపై మోపుతున్నది. ఈ నేపథ్యంలోనే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3వేల కోట్ల రాబడి లక్ష్యంగా ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నది. ఈ మేరకు డిసెంబర్ చివరి నాటికి రూ. 1512.54 కోట్లను సమకూర్చుకున్నది. గతేడాదితో పోల్చితే రూ.121.77 కోట్ల అధిక ఆదాయం వచ్చినట్లు, 8 వసూళ్లు పెరిగాయని స్వయంగా కమిషనర్ రెండు రోజుల కిందట ప్రకటించారు. అయితే ఆస్తిపన్ను వసూళ్లలో బడా బాబులు, ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలను పట్టించుకోని బల్దియా అధికారులు×సామాన్య, మధ్య తరగతి ప్రజల నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టి మరీ వసూళ్లను రాబడతుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఇప్పటి వరకు దాదాపు రూ.1512 కోట్ల మేర పైగా ఆదాయాన్ని సమకూర్చుకున్న అధికారులు, ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికల్లా రూ.3వేల కోట్ల వసూళ్ల రూపంలో రాబట్టుకోవాలని నిర్ణయించింది. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లలోనూ బడా వ్యాపారులను వదిలేసి చిన్న చిన్న వ్యాపారస్తుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తాజాగా భవనం కట్టకుండా ఖాళీ ప్లాట్లపై వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) వసూలు చేయాలని డిప్యూటీ కమిషనర్లకు కమిషన.ర్ టార్గెట్ విధించారు. సాధారణంగా భవనాలు నిర్మించుకున్నాక ఆస్తిపన్ను చెల్లించడం ప్రజలకు అలవాటు. భవనం కట్టకుండా ఖాళీ ప్లాట్‌గా ఎంతకాలం ఉన్నా.. దానికి పన్ను చెల్లించేందుకు చాలా మంది సముఖంగా ఉండరు. పన్ను చెల్లించాలనే విషయం తెలియని వారు కూడా చాలా మంది ఉంటారు. ఎలాంటి నిర్మాణం జరగకుండా ఖాళీ ప్లాట్ ఉన్నప్పటికీ జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 212(2) మేరకు వేకెంట్ ల్యాండ్ టాక్స్ (వీఎల్‌టీ) చెల్లించాలి. భూమి ధర మార్కెట్ రేట్‌లో 0.05 శాతం వీఎల్‌టీగా చెల్లించాలి. దాదాపు రెండేండ్ల కిందట రిజిస్ట్రేషన్ల మేరకు వీఎల్‌టీ చెల్లించాల్సిన ప్లాట్లు 32వేల వరకు ఉన్నట్లు అధికారుల అంచనా. వీటి నుంచి దాదాపు రూ. 110 కోట్ల ఆదాయం సమకూరుతుందని నిర్ణయించి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. బిల్ కలెక్టర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌కు రోజువారీ టార్గెట్ విధించి వసూళ్లలో వేగం పెంచాలని కమిషనర్ జడ్సీలకు ఆదేశాలు జారీ చేశారు. ఇండ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లకు పీటీఐఎన్ పొం దాలంటే నిర్మాణం పూర్తయ్యాక జీహెచ్‌ఎంసీకి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూ డా దరఖాస్తు చేసుకోవచ్చు. ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ దరఖాస్తుదారు ఇంటిని సందర్శించి ప్రాంతం, నిర్మాణం ఆధారంగా ఆస్తిపన్ను మదింపు చేస్తా రు. దీంతో పీటీఐఎన్ జనరేట్ అవుతుంది. అనంతరం పన్ను చెల్లించి రసీదు పొందవచ్చు. పీటీఐఎన్ నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. అ లాగే, ఖాళీ ప్లాట్లకు వీఎల్‌టీ చెల్లించాల్సి ఉంటు ంది. దీనికోసం కూడా స్థానిక జీహెచ్‌ఎంసీ సర్కి ల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. అ నంతరం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్లాటును తనిఖీ చేసి అక్కడి మార్కెట్ ధర ఆధారంగా 0.5 శాతం పన్ను విధిస్తారు. పన్ను చెల్లిస్తే పీటీఐఎన్ జనరేట్ చేసి వీఎల్‌టీ రసీదు జారీ చేస్తారు. దీని ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. వీఎల్‌టీ ఎంతోకాలంగా ఉన్నప్పటికీ ఖాళీ ప్లాట్ల యజమానులు ఇది చెల్లించడంలేదు.

ఇంటి అనుమతులకు వెళ్లే సందర్భంలో మాత్రమే వీఎల్‌టీ చెల్లిస్తున్నారు. అసెస్ కానీ ఖాళీ ప్లాట్లను కూడా క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని ట్యాక్స్ జాబితాలోకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. అన్ని ఖాళీ ప్లాట్ల నుంచి పన్ను వసూలయ్యే లా డిప్యూటీ కమిషనర్లు, ఏఎంసీలు, యాజమానులను సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పన్ను చెల్లించని వారి స్థలాల్లో బకాయిలున్నట్లు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

## మామిడి పూత ఆలస్యం..

### అకాల వర్షాలు, పొగమంచు ప్రభావం పెరిగిన తేమశాతంతో పంటకు నష్టం తగ్గనున్న దిగుబడిపై రైతుల ఆందోళన




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** వరుసగా మరో ఏడాది మామిడి రైతులకు నిరాశే మిగిలేలా కనిపిస్తున్నది. అకాల వర్షాలు, తీవ్రమైన మంచు, చీడపీడలతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే చెట్ల నిండా పూతతో కనిపించాల్సిన మామిడి తోటలు .. బోసిపోయి కనిపిస్తున్నాయి. సాధారణంగా నవంబర్, డిసెంబర్‌లో మామిడి పూత వస్తుంది. కానీ ఈసారి ఇప్పటివరకు పూత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పూత కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి మందులు కొడుతున్నారు.


రాష్ట్రంలో 1.23 లక్షల హెక్టార్లలో మామిడి సాగు..: రాష్ట్రంలో నాగర్‌కర్నూల్, జగిత్యాల, ఖమ్మం,రంగారెడ్డి, మంచిర్యాల, సంగారెడ్డి జిల్లాల్లో రైతులు పెద్దఎత్తున మామిడి సాగు చేస్తున్నారు. తెలంగాణలో 1.23 లక్షల హెక్టార్లలో మామిడి సాగు చేస్తున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, ఖమ్మం జిల్లాల్లో దాదాపు 50 శాతం వరకు తెగుళ్ల వల్ల పూత రావడంలేదని ఉద్యానశాఖ శాస్త్రవేత్తలు గుర్తించారు. చెట్లను కాపాడుకునేందుకు సగటున ఏడాదికి 1.2 మిలియన్ టన్నుల పురుగుమందులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. పంటల సీజన్‌లో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ఉద్యానశాఖ అధికారులు మామిడి తోటలను పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. దీంతో రైతులే సొంతంగా ఎరువుల దుకాణదారులు చెప్పే మందులను వాడుతున్నారు. ఈ ఏడాది మామిడి పూత ఆలస్యమైన నేపథ్యంలో దిగుబడులు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే వినియోగదారులకు నాణ్యమైన మామిడి దొరికే అవకాశం లేకపోగా.. ధరలు కూడా భారీగా ఉంటాయని పేర్కొంటున్నారు.

## అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** నిమంథని నియోజకవర్గ అభివృద్ధికి మారుపేరు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. ని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని కి ధూప దీప నైవేద్యానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం రోజున కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ టప్ప వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిడుగు శంకర్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంథని కి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దుదిల్ల కుటుంబానికి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అడబాల చంద్రయ్య, ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్, ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు దండే సదయ్య, అరిష ఎల్లయ్య, మరియు వార్డు సభ్యుడుదామెర దేవయ్య, పిడుగు సదయ్య, వి ఎస్ ఎస్ రాజేష్, ముకుంద శ్రవణ్,ముధం కొమురయ్య,పిడుగు పోచమల్లు, వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ సతీష్,గరిగంటి సదయ్య, సింగం అశోక్, వడ్లకొండ అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలోనే హంసపాదు!



ఎన్నో ఆశలతో కార్పొరేట్ సంస్థల్లో చేరుతున్న యువతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతున్నది. అనేకచోట్ల ఉద్యోగాల్లో లింగ వివక్ష కనిపిస్తున్నది. సమాన అవకాశం, లింగ సమానత్వం అనేది.. అందని ద్రాక్షగానే మిగులుతున్నది. ఈ విషయాన్ని 'లీన్ ఇన్-మెకిన్సే అండ్ కంపెనీ' తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం బయటపెట్టింది. ఉ మెన్స్ వర్క్‌ప్లేస్‌పై చేపట్టిన సర్వే.. ఇందుకు సంబంధించిన విషయాలను వెల్లడించింది. పురుషులతో సమానమైన తెలివితేటలు, పట్టుదల, ధైర్యసాహసాలు, ఉద్యోగంలో రాణించాలన్న తపన ఉన్నప్పటికీ.. ఆడవాళ్లపై వివక్ష కొనసాగుతూనే ఉన్నదని తేల్చింది. ప్రతీ సంస్థలోనూ పురుషులతో సమానంగా ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి మహిళలు కూడా ఆసక్తి చూపుతున్నారు. అయినప్పటికీ.. ప్రమోషన్లు, ఇతర నాయకత్వ బాధ్యతలను అప్పగించడానికి సంస్థలు ఆసక్తి చూపడంలే దట. మహిళల కెరీర్ పురోగతి, స్పాన్సర్‌షిప్ లాంటివి అందించడానికీ వెనకాడుతున్నాయట. అందులోనూ కెరీర్ ప్రారంభంలో ఉన్న యువతపై మరింత నిర్లక్ష్యం చూపుతున్నాయని సర్వేలో తేలింది. ముఖ్యంగా 30 ఏళ్లలోపు యువతులను ప్రమోషన్లు, కీలక బాధ్యతల కోసం నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టేస్తున్నారు. సర్వే వివరాల ప్రకారం.. ఎంట్రీ లెవల్ మేనేజర్లలో మూడింట ఒక వంతు మంది మాత్రమే మహిళలు ఉన్నారు. కొత్తగా కెరీర్‌ను ప్రారంభించిన మహిళల్లో కేవలం 31% మందికి మాత్రమే స్పాన్సర్‌షిప్ అందిస్తున్నారు. అదే దశలో పురుషులలో 45% మందికి స్పాన్సర్స్ ఉన్నారు. ఇలా కెరీర్ ప్రారంభంలోనే అవకాశాలను కోల్పోవడం.. మహిళల ఉద్యోగ కెరీర్‌పై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని అధ్యయనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఎంట్రీ లెవల్ ఉద్యోగుల్లో రిమోట్ వర్క్ కోసం మహిళలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనివల్ల ఉపయోగం కంటే.. నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇలా రిమోట్ వర్క్ చేసేవారికి ప్రమోషన్ రేట్లు తగ్గుతాయని చెబుతున్నారు. అదే సమయంలో, పురుషుల ప్రమోషన్ రేట్లు మాత్రం స్థిరంగా ఉంటున్నాయట. వివక్షతోపాటు ఈ నివేదిక మరో ఆధునిక ముప్పును కూడా హైలైట్ చేసింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఏఐ సాధనాలను నేర్చుకోవడానికి, ఉపయోగించడానికి.. మహిళలకు కనీస మద్దతు లభించడం లేదట. ఈ కీలకమైన రంగంలో మహిళలపై వివక్ష కారణంగా.. వారు మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉన్నది. ఏఐతోపాటు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకుంటే.. వారి కెరీర్ దూసుకెళ్లే అవకాశం ఉ ంటుంది. కానీ, కార్పొరేట్ సంస్థలు చూపుతున్న అసమానత వల్ల.. ఆడవాళ్ల ఆశలు, ఆశయాలు అడియాసలే అవుతున్నాయి.

## ఏ బియ్యం మేలు?!




ప్రపంచంలోనే అత్యధికమంది బియ్యాన్నే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. అయితే, ఎక్కువగా తెల్లని పాలిష్ చేసిన బియ్యానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరికొందరు ఆరోగ్యానికి మంచిదని దంపుడు బియ్యాన్ని వండుకుంటారు. ఈ క్రమంలో.. ఏరకమైన బియ్యంతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో నిపుణులు వివరిస్తున్నారు. పాలిష్ చేసిన బియ్యంలో విటమిన్ బి1 (థయామిన్) ఉండదు. దాంతో నాడీ వ్యవస్థ, గుండె పనితీరుపై ప్రభావం చూపే 'బెరిబెరి' వ్యాధి ముప్పు ఉంటుందట. పాలిష్ బియ్యంతో కార్బొహైడ్రేట్స్ అధికంగా అందుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. ఇక వీటిలో ఫైబర్ చాలా తక్కువ. ఈ బియ్యంతో వండిన అన్నం ఎంతతిన్నా.. కడుపు నిండినట్లుగా అనిపించదు. మళ్లీమళ్లీ ఆకలి అవుతుంటుంది. ఫలితంగా, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక ఫైబర్ లోపంవల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి జీర్ణ సమస్యలూ వస్తాయి. పోషకాలు తక్కువగా ఉండటం వల్ల కీళ్లకు సరైన పోషణ అందించవు. దంపుడు బియ్యంలో..: దంపుడు బియ్యానికి ఉండే తవుడు పొరలో.. విటమిన్లు, ఖనిజాలు అధికంగా లభిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే మధుమేహం ముప్పు గణనీయంగా తగ్గుతుంది. సోడియం తక్కువగా ఉండటం వల్ల.. రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇక ఆహారాన్ని శక్తిగా మలచడంలో కీలకపాత్ర పోషించే నియాసిన్, విటమిన్ బి3.. దంపుడు బియ్యంలో పుష్కలంగా లభిస్తాయి. ఇందులో అధిక మొత్తంలో లభించే క్యాల్షియం, మెగ్నీషియం.. ఎముకల ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. దంపుడు బియ్యం నెమ్మదిగా జీర్ణం కావడం వల్ల వెంట వెంటనే ఆకలి వేయదు. బరువు తగ్గాలని అనుకునేవారికి మంచిది. ఇందులోని ఫైబర్.. జీవక్రియలు సాఫీగా సాగేందుకు దోహదం చేస్తుంది. శరీరాన్ని డీటాక్స్ చేయడంలోనూ ముందుంటుంది. దంపుడు బియ్యంలోని పోషకాలు.. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.

## 72 ఏళ్ల వయసులో పతకాలు




ఉద్యోగ విరమణ తరువాత చాలామంది ప్రశాంతమైన జీవితం గడుపుతారు. కొందరు మాత్రమే ప్రత్యేకంగా జీవిస్తారు. తమ కలలని, అభిరుచులని విరామ సమయంలో మరింతగా సాధన చేస్తారు. అలాంటి వారిలో ఒకరే కర్నాటకకి చెందిన బి.మంజమ్మ. విశ్రాంత ఉద్యోగి అయిన మంజమ్మ 72 ఏళ్ల వయసులో అథ్లెట్‌గా రాణిస్తూ పతకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇటీవల చెన్నైలో జరిగిన 23వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు.మంజమ్మ క్రీడా ప్రయాణం 7 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఈ తక్కువ సమయంలోనే ఆమె 110 పతకాలు సాధించారు. జిల్లా ఆరోగ్య అధికారి కేంద్రంలో 'లేడీ హెల్త్ విజిటర్ (ఎల్‌హెచ్‌వి)'గా, ఇన్‌చార్జ్ నర్సింగ్ ఆఫీసర్‌గా 2013లో 36 ఏళ్ల ఉద్యోగ జీవితం నుండి ఆమె రిటైర్డ్ అయ్యారు. ఆ సంవత్సరమే భర్త మరణించడంతో మంజమ్మని తీవ్ర నిరాశనిస్పృహలు చుట్టుముట్టాయి. ఆ బాధ నుండి తనని తాను విముక్తి చేసుకోవాలనుకుని జాగింగ్ చేయడం ప్రారంభించారు. అలా తన 65 ఏళ్ల వయసులో మంజమ్మ 2018 నుండి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. 'క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి' అని చెబుతున్న మంజమ్మ తన ప్రయాణం గురించి మరిన్ని వివరాలు ఇలా చెప్పారు. 'బెంగళూరులో డాక్టరుగా ఉన్న నా కూతురు వర్షిని, నా క్రీడా ప్రయాణాన్ని ఎంతో ప్రోత్సహిస్తోంది. తను ఒక్కత్తే కాదు, నా స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారందరూ ఇచ్చిన స్ఫూర్తితో 2018లో నేను మొట్టమొదటిసారి పాల్గొన్న షాట్‌పుట్ పోటీలో ప్రథమ బహుమతి పొందాను. అప్పటి నుండి వెనుదిరిగి చూసుకోలేదు. పాల్గొన్న ప్రతి పోటీలో గెలుస్తాను. పతకం సాధిస్తాను. ప్రతిభకి వయసు అడ్డంకి కాదు. మనలో ఆత్మవిశ్వాసం ఉన్నంతకాలం గొప్ప గొప్ప లక్ష్యాలని సాధిస్తాం. ఏదీ అసాధ్యం కాదు' అని మంజమ్మ తన ప్రయాణాన్ని వివరించారు. జిల్లా స్థాయి తరువాత మంజమ్మ నాసిక్, హైద్రాబాద్, గోవా, పూణె, కొచ్చిలో రాష్ట్రస్థాయి పోటీలు, బ్రూనై, శ్రీలంక మాస్టర్ అథ్లెటిక్స్, మంగుళూరులో జరిగిన సౌత్ ఏషియా టోర్నమెంట్, ఉ డిపిలో నిర్వహించిన సౌత్ ఇండియా టోర్నమెంట్ వంటి ఎన్నో పోటీల్లో ప్రతిభ చూపించారు. తొలి రోజుల్లో 100 మీ, 200 మీ పరుగుపందెంలో పాల్గొన్న మంజమ్మ ఆ తరువాతి కాలంలో షాట్ పుట్, డిస్కస్ త్రో, 1 కిలోమీటర్ వాక్, 60 మీటర్ల జావెలిన్ త్రో పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఈ వయసులో ఇన్ని పోటీల్లో పాల్గొనడం ఆషామాషీ కాదు. కానీ మంజమ్మ అది సాధ్యం

## నిమిషాల్లో చిల్ అవుట్! షరతులు వర్తిస్తాయ్

ఈ రోజుల్లో పదిమందిని పలకరిస్తే.. ఎనిమిది మంది మూడ్ బాగోలేదు బాస్ అనే సమాధానం ఇస్తున్నారు. కారణం.. లైఫ్ స్టయిల్ ఒకటైతే, సెల్‌ఫోన్ మరొకటి. మనం చిల్ అవుట్ కాకుండా.. ప్రధానంగా అడ్డంకి పడుతున్నవి ఇవే! ఈ రెండు సలహాలు పాటించి చూడండి.. కొంతలో కొంతైనా మూడ్ ఆన్ అవుతుంది.

లైట్స్ ఆఫ్.. సన్ లైట్ ఆన్

సమస్య: యాంత్రికంగా సాగిపోతున్న లైఫ్‌లో బాగా మిస్ అయ్యేది.. సన్‌లైట్. ఎందుకంటే.. పని ఒత్తిడిలో సతమతమయ్యే చాలామంది ఎండ కన్నెరగనంతగా బిజీ అయిపోతున్నారు. నిత్యం ఏసీల్లో మగ్గిపోతున్నారు. పగలు కూడా ఎల్ఈడీ కాంతుల్లోనే గడిపేస్తున్నారు. ఇవన్నీ డిప్రెషన్‌కి దారి తీస్తున్నాయి.

పరిష్కారం: రోజులో కాసేపైనా సూర్యరశ్మికి ఎక్స్‌పోజ్ అయితే డిప్రెషన్ నుంచి బయటపడొచ్చని జర్నల్ ఆఫ్ ఎఫెక్టివ్ డిసార్డర్స్ నివేదిక తెలియజేసింది.

## తహశీల్దార్ కార్యాలయం పనుల్లో నాణ్యత పాటించాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి



**రేవల్లి ,తెలంగాణ దిశ :**తహశీల్దార్ కార్యాలయం పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం ఏదుల, రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదుల, రేవల్లి మండలాల్లో తహశీల్దార్ కార్యాలయాలను నూతనంగా నిర్మించిన భవనాలకు షిఫ్ట్ చేసి, అక్కడ నుంచే ప్రజలకు సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల్లో ఫర్నిచర్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందేలా నూతన కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రేవల్లి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి అంతర్గత సీసీ రోడ్డు, ప్రజలు నిలువు స్థలం, నీటి వసతి పూర్తి చేయాలని తహశీల్దార్ సరస్వతి వినతి మేరకు పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి తహశీల్దార్ సరస్వతి, ఏదుల తహశీల్దార్ మల్లికార్జున్, ఆర్ఐలు పవన్, శంకర్, సిబ్బంది రాజేష్, భరత్ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం కూడదు!

ఇటీవల దేశంలోని వివిధ నగరాల్లో జరిగిన అగ్ని ప్రమాదాలు మన వ్యవస్థలోని భద్రతా లోపాలను ఎత్తి చూపిస్తున్నాయి. ఢిల్లీ, ఇండోర్ నగరాల్లో నివాస భవనాలు మంటల బారిన పడడం, ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు- పిల్లలు, మహిళలతో సహా విగత జీవులు కావడం విషాదకరం. ఒడిషాలోని కటక్ ప్రభుత్వాసుపత్రి ఐసియులో మంటలు చెలరేగి 12 మంది రోగులు మృతి చెందటం బాధాకరం. భద్రం అని భావించి ఇళ్లల్లో ఆదమరచి నిదురపోతున్నప్పుడు, అనారోగ్యం నుంచి బయటపడటానికి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నప్పుడు ఇలా అగ్నికీలలకు బలి కావటం... ఆయా కుటుంబాలకు తీరని దు:ఖం, పూడని వెలితి కలిగిస్తుంది. జాగ్రత్తకు, అప్రమత్తతకు చిరునామాగా ఉండాల్సిన ఐసియుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించటం చాలా ఆందోళనకరం. వాటి నిర్మాణంలోనూ, నిర్వహణలోనూ, ప్రమాణాల పాటింపులోనూ తిష్ట వేసిన నిర్లక్ష్యానికి నిదర్శనం.

అగ్ని ప్రమాదాల కారణంగా మనదేశంలో ఏటా 22 వేల మంది మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. సగటున రోజుకు 59 మంది మంటలకు బలవుతున్నారు. ఇందులో 66 శాతం మంది మహిళలు కావడం గమనార్హం. అగ్నిప్రమాదాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచం మొత్తం మీద జరిగే అగ్ని ప్రమాదాల్లో ఐదింట ఒకటి మనదేశంలోనే సంభవిస్తోంది. నివాస గృహాల్లో, ఆసుపత్రి ప్రాంగణాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించిన సంఘటనలు గతంలోనూ ఉన్నాయి.

2000 సంవత్సరం ఆగస్టులో విజయవాడలో ఒక కార్పొరేట్ హాస్పటల్ నిర్వహిస్తున్న కోవిడ్ కేర్ సెంటర్లో అగ్నిప్రమాదం జరిగి, 10 మంది ప్రాణాలు కోల్పోయారు. గతేడాది అక్టోబర్‌లో రాజస్థాన్‌లోని ఐసియులో ఇలాంటి సంఘటనే జరిగి, ఆరుగురు రోగులు మృతి చెందారు. 2024లో ఉత్తరప్రదేశ్‌లోని ఝూన్సీ హాస్పటల్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి, నవజాత శిశువులు చనిపోయిన దుర్ఘటన దేశం అంతటినీ కలచివేసింది. 2021లో మహారాష్ట్రలో ఇలాంటి ప్రమాదాలు రెండు నమోదయ్యాయి. 2016లో భువనేశ్వర్‌లోని ఒక ప్రైవేటు హాస్పటల్ ఐసియులో మంటలకు 22 మంది బలయ్యారు. ఈ సంఘటన తరువాత భద్రతా ప్రమాణాల పెంపు మీద, తనిఖీల మీద దృష్టి పెట్టినట్టు అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అగ్ని నిరోధక చర్యల కోసం ప్రత్యేకంగా రూ.320 కోట్లు వెచ్చించి, వివిధ రక్షణ ఏర్పాట్లు చేసినట్టు కూడా వివరించింది. అయినా, కటక్ ప్రభుత్వ ఎస్‌సిబి మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్ నిర్వహణలోని ట్రామా కేర్ సెంటర్లో అగ్ని ప్రమాదాన్ని నివారించలేకపోయారు. ఆ ఆసుపత్రి ఆవరణలోనే అగ్ని నిరోధక విభాగం ఉంది. సిబ్బంది వారికి సకాలంలో సమాచారం ఇవ్వలేదని, అందుచేత అరగంట ఆలస్యంగా మంటల నియంత్రణ, రోగుల రక్షణ చర్యలు మొదలయ్యాయని అధికారులు చెబుతున్నారు. అగ్ని నిరోధక సిబ్బంది కూడా తమ వద్ద ఉన్న ఉపకరణాలను సమర్థవంతంగా ఉపయోగించలేకపోయారని అంటున్నారు. ఆపద చుట్టుముట్టిన వేళ అప్రమత్తం కావటంలోనూ, నివారణోపకరణాలను వినియోగించటంలో తగిన తర్ఫీదు, సన్నద్ధత లేకపోవటం ఆక్షేపణీయం.



చాలా సందర్భాల్లో పాలకులు సంఘటన జరిగినప్పుడు హడావిడి చేసి, ఆనక ఆ సంగతిని విస్మరించటమే ఇలాంటి దుస్థితికి కారణం. అగ్ని ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవటం, జరిగితే వెంటనే అదుపు చేసి, ప్రాణనష్టాన్ని నివారించటం ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలి. దీనికి సంబంధించి భవన నిర్మాణాలు, ఇతర ఏర్పాట్లూ ఎలా ఉండాలి? ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కర్మాగారాల నిర్వహణ ఎలా జరగాలి? అన్న దానిపై ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. వాటిని అమలు చేయటంలో అధికార యంత్రాంగపు ఉదాసీనత, మొక్కుబడి తంతు అసలు సమస్య. ప్రమాదం జరిగినప్పుడు చేసే హడావిడి ఒక వ్యవస్థాగత విధానంగా, అప్రమత్తతగా కొనసాగకపోవటం మళ్లీ మళ్లీ ప్రమాదాలు జరగటానికి తావిస్తోంది. అలాగే, మంటలను నిరోధించటానికి నీటిని మాత్రమే ఉపయోగించటం పాత పద్ధతి. కార్బన్ డయాక్సైడ్, ఫోమ్ వంటి నిప్పు నిరోధకాలను ఎక్కువగా వినియోగించాలి. తగిన సంఖ్యలో సిబ్బంది నియామకం, నైపుణ్యాల పెంపు, మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రజల్లో అవగాహన వంటి చర్యలు కూడా చాలా అవసరం. చేతులు కాలాక ఆకులు పట్టుకోకూడదన్న పెద్దల హితోక్తిని ప్రభుత్వాలు సదా జ్ఞాపకం ఉంచుకోవాలి. ప్రాణాలు పోయాక పరిహారాలు ప్రకటించటం కాదు; ప్రమాదాలు జరక్కుండా అన్ని విధాలా అవసరమైన చర్యలు తీసుకోవాలి.

# గ్రేటర్ లో కోర్ అర్బన్ యాక్ట్





**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి కోసం దశాబ్దాల కాలం నాటి పాత చట్టాలను పక్కన పెట్టి, అత్యంత శక్తివంతమైన కోర్ అర్బన్ రీఫార్మ్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ చట్టాన్ని తీసుకువస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ ఎంసీ చట్టం స్థానంలో రాబోయే ఈ కొత్త చట్టం, నగర పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రధానంగా అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ , విపత్తు నిర్వహణను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కొత్త చట్టం ద్వారా హైడ్రా కు తిరుగులేని చట్టబద్ధమైన అధికారాలు లభించనున్నాయి. ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా అధికారులు ఇతర మునిసిపల్ విభాగాలపై లేదా రెవెన్యూ అధికారుల నోటీసులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కోర్ చట్టం అమలులోకి వస్తే, హైడ్రా నేరుగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసే అధికారంతో పాటు, తక్షణమే కూల్చివేతలు చేపట్టే విచక్షణా ధికారాలను కూడా పొందుతుంది. దీనివల్ల కాలయాపన తగ్గి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుంది. నగర పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధులు , బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుం ది. నోటీసులు ఇచ్చే ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన నిబం ధనలను ఇందులో పొందుపరిచారు. ఇది క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కోర్ చట్టం కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఒక ప్రణాళికాబద్ధమైన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు పునాదిగా నిలవనుంది. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ కాలం నాటి పాత చట్టాల వల్ల ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తూ, నూతన తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నారు.

### లారీ లో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం స్వాధీనం - ముగ్గురు అరెస్ట్, లారీ సీజ్

**మహబూబాబాద,తెలంగాణ దిశ :** జిల్లా టాస్క్ ఫోర్స్, కురవి పోలీస్ సంయుక్త ఆపరేషన్లో భాగంగా అక్రమ సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై చర్యలు చేపట్టారు. చిత్తూరు నుండి మహబూబాబాద్ వైపు అక్రమంగా తరలిస్తున్న లారీని కురవి శివారు సోమ్లా తండా సమీపంలో ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు ?8,00,000 విలువైన 70 క్వింటాళ్ల నల్లబెల్లం మరియు 10 క్వింటాళ్ల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు గుగులోత్ సుమన్, ఆరెపల్లి మధు, బొల్లా విజయ్ కుమార్ లను అరెస్ట్ చేసి, లారీని సీజ్ చేసారు. ఈ ఆపరేషన్లో టాస్క్ ఫోర్స్ సిఐ హాతీరామ్, కురవి ఎస్సైగంద్రాతి సతీష్, ఎస్సై జయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూ సెటైర్లు




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సాధారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఆప్షన్ ఉంటుందని మనందరికీ తెలుసు. కానీ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ సభ గడప తొక్కకుండానే "అటెండెన్స్ అక్కర్లేని అసాధారణ ఉద్యోగి" గా కొత్త రికార్డు సృష్టించారు మన గులాబీ బాస్. 'రాజ్యం పోయినా రాచరికం పోలేదు' అన్న సామెతను నిజం చేస్తూ గజ్వేల్ ఫామ్ హౌస్ నుంచే ప్రజాస్వామ్యాన్ని శాసిస్తున్న తీరుపై ఇప్పుడు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.సామాన్యుడు ఒక్క రోజు ఆఫీస్ మానేస్తే జీతంలో కోత పడుతుంది. కానీ మన ప్రతిపక్ష నేత గారికి మాత్రం ఇప్పటి వరకు అక్షరాలా రూ. 1.06 కోట్ల జీతభత్యాలు ప్రభుత్వం చెల్లించింది. సభకు వచ్చి ప్రజా సమస్యలపై గళం ఎత్తాల్సిన బాధ్యతను పక్కన పెట్టి, కేవలం అకౌంట్‌లో పడే మెసేజ్‌లకే పరిమితమైన ఈ 'రాజకీయం' చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. "కోటి రూపాయల జీతం తీసుకుంటూ కోలుకోలేని నిద్రలో ఉండటం" అంటే ఇదేనేమోనని చర్చించుకుంటున్నారు.గవర్నర్ శివప్రతాప్ శుక్లా అసెంబ్లీలో 'తెలంగాణ రైజింగ్ 2047' అంటూ భవిష్యత్ ప్రణాళికలు వివరిస్తుంటే.. ప్రధాన ప్రతిపక్షం మాత్రం "మేము రాము.. మాకు ఆ విజన్ డాక్యుమెంట్లు పట్టవు" అన్నట్లుగా వ్యవహరించింది. దీనిపై రేవంత్ సెటైర్ వేశారు. ఏఐ (ఎఐ) సునామీ రాబోతోందని గవర్నర్ చెబితే, ప్రతిపక్షం మాత్రం ఇంకా పాత రికార్డులే వేస్తోంది. కనీసం విజన్ డాక్యుమెంట్ చదివారా? అంటే.. "మాకు అధికారం పోయిన దుఃఖం చదవడానికే టైమ్ సరిపోవడం లేదు" అన్నట్లుగా ఉందని ఎద్దేవాచేశాడు.నాలుగు కోట్ల మంది ప్రజలు తమ గొంతుక వినిపిస్తారని అసెంబ్లీ వైపు చూస్తుంటే, ప్రతిపక్ష నాయకుడు మాత్రం గవర్నర్‌కు కనీసం శుభాకాంక్షలు చెప్పడానికి కూడా రాలేదు.

సభకు రాకుండా జీతం తీసుకోవడం అనేది ఒక "మాయని మచ్చ" అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అంటే విధులకు హాజరు కాకుండా జీతం తీసుకునే ఈ కొత్త ట్రెండ్‌పై ఇప్పుడు స్పెషల్ క్లాస్ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకోవడం అనేది 'కళ' అయితే.. అందులో కేసీఆర్ గారు 'ఆస్కార్' రేంజ్ పర్ఫార్మెన్స్ ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెవులు కొరుక్కుంటున్నారు. మరి ఈ 'కోటి రూపాయల అటెండెన్స్' వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి!

## మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,తెలంగాణ దిశ :** ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌలిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు.పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు,భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచేవిధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నట్టింట్లో కల్తీ రక్కసి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** భారతదేశంలో ఆహార కల్తీ రక్కసి కోరలు చాస్తున్నది. యేటా దేశవ్యాప్తంగా కల్తీ ఆహారం కారణంగా సుమా రు 70 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారనే చేదు నిజాన్ని గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం.. భారత్‌లో యేటా 10 కోట్ల మంది కల్తీ ఆహారం తీసుకుని అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందులో 20 శాతం మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఫలితంగా నిల్వ ఉంచిన కలుషిత ఆహారం కొనుక్కుని తిని మరీ ప్రజలు రోగాలను కొనితెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఆహార భద్రతా ప్రమాణా ల అమలులో ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్ల కాలం లో అట్టడుగు స్థానానికి పడిపోయింది. తెలు గు రాష్ట్రాల్లో పాల కల్తీ నిరంతరాయంగా సాగుతున్న ఒక ప్రమాదకర వ్యాపారంగా మారింది. పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి రోజూ వినియోగించే పాలు ఇప్పుడు విషపూరిత రసాయనాలతో నిండిపోతున్నాయి. పాల సాంద్రత పెంచేందుకు గంజి పొడిని వాడుతున్నారు.వంటగదిలో నిత్యం వినియోగించే పదార్థాలు, మసాలాలన్నీ ఇప్పుడు కల్తీ కాటుకు గురవుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు ప్రధాన పట్టణాల్లో తరచూ 'కల్తీ'కారుల అక్రమాలు వెలు గు చూడటం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల మైలార్‌దేవ్‌పల్లి, లాలాగూడల్లో అపరిశుభ్ర వాతావరణంలో తయారవుతున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కేంద్రాలపై పోలీసులు జరిపిన దాడులు ఒక ఎత్తయితే, బంజారాహిల్స్ వంటి సంపన్నుల నివాస ప్రాంతంలో 'ఫ్రైడ్ డెయిరీ' పేరిట సాగుతున్న కల్తీ నెయ్యి దందా మరో ఎత్తు.కేవలం అల్లం వెల్లుల్లి, నెయ్యి మాత్రమే కాదు.. మనం నిత్య ఇంట్లో వినియోగించే పాలు, కారం, నూనె నుంచి టీ పొడి చివరకు.. ప్రతీది నకిలీమయం అవుతుండటం ఆందోళనకరం. శంషాబాద్ జోన్ పరిధిలోని జల్‌పల్లి, పహాడీషరీఫ్ ప్రాంతాల్లో పట్టుబడి న కల్తీ పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలిస్తే, ఆహార భద్రత ప్రమాణాలను గాలికొదిలేసి, లాభార్జనే ధ్యేయంగా దందా సాగినట్లు స్పష్టమ వుతున్నది. కల్తీల వెనుక వాస్తవాలు అత్యంత దారుణంగా ఉన్నాయి.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీలో అక్రమార్కులు కుళ్లిన అల్లం, తక్కువ నాణ్యత గల వెల్లుల్లికి తోడు.. జిగురు కోసం ప్రమాదకరమైన 'ఎక్స్‌జన్ గమ్ పౌడర్', రంగు కోసం సింథటిక్ రసాయనాలు, నిల్వ ఉండటానికి అధిక మోతాదులో సిట్రిక్ యాసిడ్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఈ పదార్థాలు మనిషి శరీరంలోకి వెళితే జీర్ణకోశ వ్యాధుల నుంచి మొదలుకొని దీర్ఘకాలంలో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది.కల్తీ నెయ్యి విషయానికొస్తే, అక్రమార్కులు తక్కువ ధరకు లభించే పామాయిల్, డాల్డా, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఫ్యాట్స్‌ను ఆవు, గేదె పాల మీగడలో కలిపి తమదే స్వచ్ఛమైన నెయ్యి అని మార్కెట్లోకి వదులుతున్నారు. పాల ను చిక్కగా మార్చేందుకు వీరు యూరియా, డిటర్జెంట్ పౌడి, గ్లూకోజ్, స్టార్చ్ పౌడర్లు వాడుతున్నట్లు తేలింది. ఈ నెయ్యిని వినియోగిస్తే కాలేయం దెబ్బతినడం, మూత్రపిండాల వైఫల్యం, గుండె సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అసలు ఈ కల్తీ మహమ్మారి ఇంతలా వేళ్లూనుకోవడానికి మారుతున్న జీవనశైలే ప్రధాన కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. ఆధునిక కాలంలో 'ఇన్‌స్టంట్ ఫుడ్'పై మోజు, ఏ వంట అయి నా త్వరగా సిద్ధమైపోవాలనే ఆతృత.. కల్తీ కేటుగాళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకునే ఓపిక లేకపోవడం, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ ద్వారా వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్ల వెంట పడటం వల్ల మనం తెలియకుండానే విషాన్ని కొని తెచ్చుకుంటున్నాంతక్కువ ధరకే దొరుకుతున్నాయని నాణ్యతను పట్టించుకోకుండా రోడ్డు పక్కన విక్రయించే విడి అల్లం పేస్ట్‌లు, లోకల్ బ్రాండ్ నెయ్యి ప్యాకెట్లను ఆశ్రయించడం ప్రాణాంతకం. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో లాభాల కోసం ఇలాంటి కల్తీ ఉత్పత్తులనే వాడుతున్నట్లు యంత్రాంగం విచారణలో తేలడం గమనార్హం. కేవలం పోలీసుల దాడులు, అరెస్టులతోనే ఈ వ్యవస్థ ప్రక్షాళన కాదు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలిసాధ్యమైనంత వరకూ ఇంట్లో తయారు చేసుకునే పదార్థాలనే, వినియోగించు కోవడం ఉత్తమం. అధిక లాభాల కోసం సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ ముఠాలపై ప్రభుత్వాలు కఠిన చట్టాలను ప్రయోగించి, కల్తీ మహమ్మారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతై నా ఉంది.పాలు తెల్లగా కనిపించేందుకు అక్రమార్కులు వైట్ పెయింట్ ను ఉపయోగిస్తున్నారు. నిల్వ ఉంచేందుకు ఫార్మాలిన్ వంటి రసా యనాలను వాడుతున్నారు. కేవలం లాభాపేక్షే ధ్యేయంగా నకిలీ పాల రైతులు అవతారమెత్తి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక పాడి గేదె పెంపకం దారు వద్ద రెండు మూడు గేదె లు ఉంటే 20 నుంచి 30 మంది వినియోగదారులు ఉంటున్నారు.ఈ అదనపు పాలు ఎక్కడ నుంచి వస్తున్నాయో దేవుడికే తెలియాలి. బజారుకొకటి ఉంటున్న ప్రైవేట్ పాల కేంద్రాలు కాస్త కొద్దీ పాలను విక్రయిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో యూరియా బస్తా ల నిల్వలు కనిపిస్తున్నాయి. పంటలకు దొరకని యూరియా ఇక్కడ నిల్వ ఉండటం వెనుక అసలు పరమార్థం ఇదే.ల కల్తీ కోసం అక్రమార్కులు యూరి యా, ఫార్మాలిన్, డిటర్జెంట్లు, అమ్మోనియం సల్ఫేట్, కాస్టిక్ సోడా వంటి భయంకరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నారు. పాల సాంద్రతను పెంచేందుకు గంజి పొడిని కలుపుతున్నారు. నీళ్లు కలిపిన పాలు చిక్కగా కని పించేందుకు సబ్బును ఉపయోగిస్తున్నారు. వైట్ పెయింట్ ని పాలలో కలపడం కల్తీ దారుల మితిమీరిన తెలివికి నిదర్శనం. వీటివల్ల మూత్రపిండాల వ్యాధులు, క్యాన్సర్, జీర్ణకోశ సమస్యలు తలెత్తుతున్నా యి. ఫార్మాలిన్ రసాయనం కాలేయం, మూత్రపిండాలపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది.పాలలో లాక్టోమీటర్ పరీక్షలతో కూడా గుర్తించలేని విధంగా కార్బోహైడ్రేట్లు కలుపుతున్నారు. ఇంతటి ప్రమాదకర స్థితి నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆహార భద్రతా శాఖతో తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించి కల్తీకి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. లేనిపక్షంలో సామాన్య ప్రజలు రోగాలపాలై అర్ధాంతరపు చావులకు గురికాక తప్పదు.

# సినిమా

## మెడికల్ కాలేజీలో అంతుచిక్కని మరణాలు..


### ఏడాది తర్వాత ఓటీటీలోకి వచ్చేసిన హారర్ క్రైమ్ థ్రిల్లర్



సాధారణంగా థియేటర్లలో విడుదలైన సినిమాలు మూడు లేదా నాలుగు వారాల తర్వాత ఓటీటీలోకి వచ్చేస్తుంటాయి. కొన్ని బ్లాక్ బస్టర్ సినిమాలు అయితే ఐదు లేదా ఆరువారాలకు స్ట్రీమింగ్ కు వస్తుంటాయి. రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి వంటి కొన్ని సినిమాలు రెండు నెలల తర్వాత ఓటీటీలో సందడి చేస్తుంటాయి. అయితే తెలుగు హారర్ థ్రిల్లర్ సినిమా మాత్రం ఏకంగా ఏడాది తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. గతేడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అయిన ఈ చిత్రం ఆడియెన్స్ ను బాగా భయపెట్టింది. ముఖ్యంగా ఈ సినిమాలో డిఫరెంట్ శబ్దాలు, బీజీఎమ్ తో అందరినీ భయపెట్టారు. అలాగే ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూపించని సరికొత్త పాయింట్ ను ఇందులో చూపించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మున్నార్‌లోని ఒక మెడికల్ కళాశాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఈ కాలేజీలో వరుస మరణాలు చోటు చేసుకుంటాయి. విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. అంతేకాదు మృతదేహాలపై చిత్ర విచిత్రమైన మార్కులు కనిపిస్తుంటాయి. దీంతో కాలేజీలో ఏదో ఉందని అందరూ అనుమానిస్తారు. అప్పుడే ఈ మిస్టరీని కనిపెట్టేందుకు రూబాన్ అనే ఒక ప్రొఫెషనల్ ఘోస్ట్ హంటర్ ను కాలేజీకి పిలిపిస్తారు. అతను కొన్ని సైంటిఫిక్ టూల్స్ ఉపయోగించి ఆత్మలను ట్రాక్ చేస్తాడు. అదే సమయంలో కాలేజీలో విద్యార్థుల మరణాల వెనక కొన్ని షాకింగ్ సీక్రెట్స్ ఉన్నాయని తెలుసుకుంటాడు. ఒక వింత శబ్దం వల్లనే స్టూడెంట్స్ చనిపోతున్నా రని అర్థం చేసుకుంటాడు. ఇదే క్రమంలో కాలేజీ గత చరిత్ర గురించి తెలుసుకునే క్రమంలో షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తాయి.. 20 ఏళ్ల క్రితం ఇదే కాలేజీలో ఒక మ్యూజిక్ టీచర్ అనుమానాస్పదంగా చనిపోయిందని రుబాన్ తెలుసుకుంటారు. ఆమె మరణం వెనక కాలేజీ స్టాఫ్ ఉంటారని తెలుసుకుంటాడు. మరి రూబాన్ ఆ మ్యూజిక టీచర్ ఆత్మను ఎలా అడ్డుకున్నాడు? విద్యార్థుల వరుస మరణాలను ఎలా ఆపగలిగాడు? అసలు ఆ మ్యూజిక్ టీచర కథేంటి? చివరకు ఏమైంది? అన్నది తెలుసుకోవలంటే ఈ సినిమా చూడాల్సిందే.

## ఇక సారీలు చెప్పడం ఆపాలి

### ఇండస్ట్రీలో మహిళల పరిస్థితిపై సమంత సంచలన వ్యాఖ్యలు



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమంత, మహిళల స్థితిగతులపై తన మనసులోని భావాలను బహిరంగంగా వెల్లడించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ గుర్తింపు కోసం మహిళలు ప్రతిదానికీ రెట్టింపు కష్టపడాల్సి వస్తోంది అని పేర్కొంది. సినిమా రంగంలో మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరంగా చెబుతూ, వారి పోరాటం ఎంత కఠినంగా ఉంటుందో వెల్లడించింది. సమాజంలో ఇతరులు సౌకర్యంగా ఉండటానికి మహిళలు తమ అభిప్రాయాలు, షెడ్యూళ్లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఉంటారని సమంత ఆవేదన వ్యక్తం చేసింది. తమ ఆశయాలను వదులుకుంటూ వెనక్కి తగ్గడం మహిళలకు అలవాటైపోయింది అని ఆమె అన్నారు. ఇంకా ముందుకు వెళ్లి, మహిళలు తమ త్యాగాలను కూడా గుర్తించకుండా జీవిస్తున్నారని సమంత పేర్కొంది. "తమ వ్యక్తిత్వాన్ని త్యాగం చేసి, ఇతరుల కోసం జీవించడం ఒక సాధారణ విషయంగా మారిపోయింది అని ఆమె అభిప్రాయపడింది. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని చెప్పిన సమంత, ప్రతిదానికీ సారీ చెప్పడం ఇకనైనా ఆపాలి" అంటూ గట్టిగా పిలుపునిచ్చింది. మహిళలు తమ స్థానాన్ని అర్హతతో సంపాదించుకున్నారని, అందుకే ఎవరో ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించాలని సూచించింది. భవిష్యత్తుపై తన ఆశయాన్ని వ్యక్తం చేస్తూ, సినిమాలను 'ఫీమేల్ లీడ్' అంటూ ప్రత్యేకంగా ట్యాగ్ చేయాల్సిన అవసరం లేని రోజు రావాలని ఆమె ఆకాంక్షించింది. "మహిళా పాత్రలు కేవలం హీరోకు సపోర్ట్ చేసే స్థాయిలో కాకుండా, స్వతంత్రంగా నిలబడాలి" అని స్పష్టం చేసింది. షూటింగ్ సెట్స్‌లో భద్రతపై కూడా సమంత దృష్టి సారించింది. అది ఒక చర్చాంశం కాకుండా పరిశ్రమకు ప్రాథమిక ప్రమాణంగా మారాలని, ప్రతి మహిళా నటి సెట్‌లో సురక్షితంగా ఉన్నామనే భావనతో పని చేయాలని ఆమె పేర్కొంది.

## నెట్టింట సాయి పల్లవి పెళ్లి రూమర్స్ .. ఇప్పట్లో చేసుకునే ప్రసక్తే లేదంటున్న లేడీ పవర్ స్టార్

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది.ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. "ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను" అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది.సాధారణంగా ఇలాంటి ప్రశ్నలకు స్టార్ హీరోయిన్లు ఊహించని సమాధానాలు ఇస్తుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం ఎలాంటి సందేహాలకు తావు లేకుండా సూటిగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు. ఏదేమైన పెళ్లి కంటే కెరీర్‌నే ప్రాధాన్యంగా తీసుకుంటూ ముందుకు సాగుతున్న సాయి పల్లవి నిర్ణయం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

## బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా 'బైకర్' సినిమా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీ ట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు. బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిం దన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు. కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

## రామ్ చరణ్ కంటి దగ్గర అంత పెద్ద గాయమైందా..




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో తన ఇమేజ్‌ను మరింత బలపరుచుకుంటూ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తర్వాత ఆయన నటిస్తున్న ప్రతి సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలోనే 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో కలిసి చేస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' ఇప్పటికే భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్నిమైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణ. ఈ సినిమాలో రామ్ చరణ్ ఒక కొత్త, రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. మొదట మార్చి 27న విడుదల కావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. మార్చి చివరి వారంలో 'పెద్ది' షూటింగ్ సందర్భంగా ఓ కీలక యాక్షన్ సీన్ చిత్రీకరిస్తున్న సమయంలో అనూహ్యమైన ప్రమాదం చోటుచేసుకుంది. రామ్ చరణ్ డూప్ లేకుండా స్వయంగా స్టంట్స్ చేయడానికి ప్రయత్నించే సమయంలో ఆయన కంటి పైభాగంలో గాయమైంది. వెంటనే యూనిట్ షూటింగ్ నిలిపివేసి ఆయనకు చికిత్స అందించింది. గాయం తీవ్రత దృష్ట్యా వైద్యులు నాలుగు కుట్లు వేశారు. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు ఆందోళనకు గురయ్యారు. సోషల్ మీడియాలో "గెట్ వెల్ సూన్ చరణ్ అన్న" అంటూ భారీగా పోస్టులు చేశారు. అయితే, ఇది పెద్ద ప్రమాదం కాదని, చరణ్ సురక్షితంగా ఉన్నారని చిత్ర బృందం స్పష్టం చేయడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. గాయం అయినప్పటికీ రామ్ చరణ్ తన డెడికేషన్‌ను చాటుకున్నారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినా, ఆయన మరుసటి రోజే సెట్స్‌కు తిరిగి వచ్చారు. కంటిపై కట్టుతోనే షూటింగ్‌లో పాల్గొనడం ఆయన కమిట్‌మెంట్‌కు నిదర్శనం. అదే సమయంలో ఆయన పుట్టినరోజు (మార్చి 27) రావడంతో సెట్స్‌లోనే బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. గాయంతో ఉన్నప్పటికీ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సందడి చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో రామ్ చరణ్ గాయంతో ఉన్న ఒక ఫోటో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన ఎల్లో కలర్ డిజైనర్ శాలువాతో, రగ్గడ్ బేర్డ్ లుక్‌లో కనిపిస్తున్నారు. కంటి పైభాగంలో గాయం, కుట్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఆయన ముఖంలో చిరునవ్వు మాత్రం చెదరలేదు. ఈ ఫోటో చూసిన అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. కొద్దిరోజుల విశ్రాంతి తర్వాత రామ్ చరణ్ మళ్లీ 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

### మళ్లీ రాణిగా రాబోతున్న కంగనా..

## త్వరలోనే 'క్వీన్ 2' షురూ!

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన చిత్రం 'క్వీన్'. వికాస్ బల్ దర్శకత్వంలో 2013లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా కంగనాకు నేషనల్ అవార్డును తెచ్చిపెట్టింది. ఒక సాధారణ అమ్మాయి తన పెళ్లి రద్దయ్యాక ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లి, అక్కడ తనను తాను ఎలా ఆవిష్కరించుకుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి. తాజాగా రాబోతున్న ఈ సీక్వెల్‌లో కంగనా రనౌత్ మరోసారి 'రాణి' పాత్రలో అలరించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగంలో రాణి ప్యారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్ వంటి యూరప్ నగరాల్లో పర్యటిస్తే, ఈ 'క్వీన్ 2' చిత్రంలో ఆమె ప్రయాణం మన దేశంలోని వివిధ మెట్రో నగరాల చుట్టూ సాగనుందని బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు వికాస్ బహ్ల్ ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతున్నారు.



ఈ సినిమాలో కంగనా మినహా పాత నటీనటులు ఎవరూ ఉండరని, ఎక్కువ శాతం కొత్త థియేటర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న కంగనా ఈ సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ముంబైలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఏప్రిల్ నెలాఖరు నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని, దాదాపు మూడు నెలల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా చిత్ర యూనిట్ ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నట్లు టాక్.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215